4551

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

కాకినాడ.

రెండునెలల కొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము. ౩౪ 34 { పార్థివ చైత్ర-ఆషాఢములు. } సంచిక ౧-౨ 1-2



కాకినాడ

పరిషత్కార్యాలయమునఁ బ్రకటింపఁబడినది.

చందా, పోష్టువ్యయములతో సంవత్సరమునకు రు 3-0.

1944-45

విషయసూచిక.

1. స్వవిషయము ౧-౩
2. కళాపూర్ణోదయము ౩-౮
   విద్వాన్-దువ్వూరి సూర్యనారాయణశాస్త్రిగారు.
3. తెలుఁగు బసవోదాహరణము- పాల్కురికి సోమనాథకవి ౯-౧౭
   బండారు తమ్మయ్యగారు.
4. దర్పణసమీక్ష ౧౮-౨౪
   సాహిత్యశిరోమణి-భాషాప్రవీణ చిలుకూరి వీరభద్రశాస్త్రిగారు.
5. దీపాలవారి జితకాశి ౨౫-౩౨
   దువ్వూరి సూర్యనారాయణశాస్త్రిగారు.
6. భీమునిసూక్తులు ౩౩-౩౫
   చిలుకూరి పాపయ్యశాస్త్రిగారు.

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక.

కాకినాడ.

రెండవనెలకొకసారి ప్రకటింపఁబడును.

(Journal of the Telugu Academy.)

సంపుటము ౧౦ { వార్షిక [illegible] } సంచిక ౧-౨

స్వవిషయము.

[illegible] సంపుటము ముగిసినది. కాని ఖ్యాతి యింకను నెలకొనియుండదేమి మన సారస్వతమువారి కంట్లో ఉత్తరప్రత్యుత్తరములవలన పత్త్రికను యథాప్రకారముగ విపులముగఁ [illegible] మనవి

ఆంధ్రభాషయందు నేఁటికిని మిగతభాషలందువలెనే స్వేచ్ఛామయముగ విస్తరించి గలుగుచున్నది. భాషావిషయమున మాత్రము దానికి నియమము మహావిషమముగ లేదు. నేఁటిశాస్త్రచారిత్రకాదిగ్రంథములందును, కావ్యవాఙ్మయమునందును నుపయోగింపఁబడు భాష గ్రామ్యగ్రాంథికవ్యావహారికములలో నేదియుఁ గాక కొన్నితావుల దుర్గ్రాహ్యమై, అనన్వితమై యున్నది. ఏకాలమునందైనను భాషకు నియమము లుండుట తప్పదు స్వచ్ఛందతవలన భాషాభివృద్ధి గలుగదనుట నిస్సంశయము. పత్త్రికలయందును, విమర్శకవ్యాసములందును

[illegible]

భాష" యని పేర్కొన మొనర్చుచున్నారు. సహృదయులై విమర్శన మొనర్చినఁ గృతక తాంత్రికా వారికే తెలియఁగలదు

ఇటీవలఁ బత్త్రికా ప్రపంచమున ప్రఖ్యాతపురుషులై యఖండమగు కీర్తిని గడించి పదునైదు సంవత్సరములు "కృష్ణాపత్త్రిక"ను నిర్విఘ్నముగ నడపిన శ్రీ ముట్నూరి కృష్ణారావు పంతులుగారు దివంగతులైరని వ్రాయుటకు మిక్కిలి విచారించుచున్నాము. వీరి సర్వతోముఖపాండిత్యము, దేశభక్తి, కార్యదీక్షయు నందఱకు విదితము. వీరి పత్త్రికలోని సంపాదకీయవ్యాసములలో గొన్ని గ్రంథరూపముగ ప్రకటింపఁబడినవి. వీరి గ్రాంథికభాషాభిమానమును కృష్ణాపత్త్రికను జదువువారందఱకును విదితము. గ్రాంథిక గ్రామ్యభాషావివాదసందర్భమునఁ దమ తండ్రిగారితో శ్రీ కృష్ణారావు పంతులుగారు "గ్రామ్యము అనుసరణయోగ్యము" అను విషయములో మీతో వాదించి గెలువలేము. కాని గ్రాంథికశైలిలో అందమున్నది గనుకఁ గళగ భావించి దాని ననుసరించుచుండెదనని సమాధానము చెప్పినటుల శ్రీ గిడుగు సీతాపతిగారు తెలియఁజేయుచున్నారు. గ్రామ్యవ్యావహారికగ్రాంథికభాషా విషయమున గ్రాంథికభాషయొక్క పరమోత్కృష్టతను గ్రహించియే శ్రీ పంతులుగారు తమ పత్త్రికారాజమున దాని నుపయోగించిరి. ఆయన జీవితమునందలి ముఖ్యవిషయములు ఆంధ్రపత్త్రిక 1 జూలై సంచికలో శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు వ్రాసిన వ్యాసమునఁ జూడనగును.

మఱియు ది 2-7-45 న సుప్రసిద్ధభాషాభిమానులును పండితులు నగు శ్రీ చెన్నాప్రగడ భానుమూర్తి పంతులుగా రాకస్మికముగ మరణించిరి. వీరు ప్రథమమునందు బందరు నోబిల్ కళాశాలలో నధ్యాపకులుగ నుండి తరువాత గవర్నమెంటు ట్రాన్స్లేటరుగఁ బనిచేసిరి. వీరికి సంస్కృతాంధ్రాంగ్లభాషలయందుఁ గల వైదుష్య మపారము. ఆంధ్రమున వీరి కవితాసామర్థ్య మందఱకును దెలిసినవిషయమే. ప్రమోదూత

సంవత్సరమున పెద్దాపురములో జరిగిన పరిషద్వార్షికసభకు వీరగ్రాసనాధిపతులై యున్న వారు బడసిరి. వీరి యధ్యక్షోపన్యాసము పరిషత్పత్రిక సం. ౧౯. సం. ౫. పుట ౧౦౯-౧౨౮ అయందుఁ బ్రకటింపఁబడినది. వీరి భాషాభిమానము ప్రశంసనీయము. వీరు పెక్కు కావ్యములను రచించిరని కూడఁ దెలియుచున్నది. అంతిమదినములలో వీరు వైరాగ్యప్రవృత్తి గలిగి కొవ్వూరునందొక యాశ్రమమును స్థాపించి కాలమును గడపుచు నాకస్మికమరణము నొందిరి. వీరియొక్కయు, శ్రీ కృష్ణారావుగారియొక్కయు జీవితము లాదర్శప్రాయములనుట నిర్వివాదాంశము. వీరియాత్మలకు పరమేశ్వరుఁడు శాంతి నొసంగును గాక.

కళాపూర్ణోదయము.

దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి.

(అనువృత్తము.)

ప్రాఁతప్రతులను ముద్రింపవలసివచ్చినప్పుడు పెక్కులేఖకప్రమాదములతో నిండినపాఠములు సందిగ్ధములుగా నుండవచ్చును. అందుకై ప్రత్యంతరములు పరిశీలింపుచుఁ బాఠము సందిగ్ధముగా నున్నచో నున్న దున్నటు లుంచుటగాని తోఁచినరీతి సూచించుటగాని చేయవలసి యుండును. శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు కొన్ని పాఠములను "నాయవతరణ, తోఁచినట్లు సవరించితిని, అర్థసిద్ధికై సవరించితిని" అని వ్రాయుచు దిద్దివైచిరి. అందుఁ గొన్ని పూర్వప్రతులలో నున్నవియుఁ గొన్ని దిద్ద నవసరము లేనివియు నై యున్నవి. నూతనముద్రణమున నట్టి "నాయవతరణలు" లేకుండఁ గవిహృదయసూచకము లనఁదగినపాఠములే యాయాతావుల సందర్భోచితములుగను సవివరముగను జేర్పఁబడినవి. పింగళిసూరనార్యుని కావ్యమున మన సవరింపు లేల ?

ఈసందర్భమున వ్రాఁతప్రతుల పద్యసంఖ్యలు చూపఁబడి నూతనప్రతి యందలి పద్యసంఖ్యయు నీయఁబడినది.

(1) "అనిన నాకొంతతడవఁ దట్లు చేసె. 3౪౨ వ. ప్ర. ౪3 వ్రా. ప్ర. ఇట "చేసె, అక్కట. చేసి, నాపవరణ" అని పేజీక్రిందఁ జిత్తుప్రాఁత. ఈపద్యమునకును దీనికిఁబైపద్యమునకును నడుమ "ఇట్లు దివ్యదృష్టిం జూచి" అను వ్రాఁతగద్యము లభించుటచేఁ బైదిద్దుపాటు అనావశ్యకమై సందర్భము సరిపడినది.

(2) ఆకసమున విమానములో నేఁగుచున్న దంపతులు చదరంగ మాడుచున్న సందర్భమును సూచించుపట్టున:-

"నిలు మహో బొంకకు నత్త మిమ్మా యంచు" ౬.౧౨౦ వ. ప్ర. ౧౨౦ వ్రా. ప్ర. ఇట పల్లాదివారు,

"నత్తకమ్మా. క. ఫ. బ. నత్తకమ్మ యొటంచుఁ బాఠ మిచ్చి పాచికల పందె మన్నది. శ. ర. వ్రాఁతప్రతులు రెండిట మెత్తకమ్మా యనిగా, యతితప్పినపాఠ మున్నది. అర్థసిద్ధికై 'నత్తమిమ్మా' సవరించితిని. క, ఫ. బ." అని పేజీక్రిందఁ జిత్తులో వ్రాయఁబడి. ఇట శబ్దరత్నాకరపాఠ మాశ్రయించుచో సవరణ కగత్య మేమి? అగుము. నత్తకమ్మ నుద్దేశించి బొంకకుము. అనఁగా పాచికలపందెమున గూర్చి బొంకకుము. అని భావము. అంతేకాక తిరుపతి ఏలూరు చిన్నయసూరి పాఠములలోఁ గూడ శబ్దరత్నాకరపాఠానుసారముగనే యున్నది. ఇట 'సవరణ' చేయుట కవసరము లేదు. కాఁగా 'నత్తకమ్మ, అనియే ప్రాఁతప్రతి గ్రహించినది.

నత్తకమ్మ=పాచికలపందెము. (చూ. చి. ని. శ. ర. నూ. ని)

(3) "అన బలిరా మహాకవిశిఖాభరణంబ యదుక్తభాషణం
బున కిపు డిచ్చునుత్తరము పూని విచిత్రపుఁబద్య మయ్యె నే
లని విభుఁ డాడె నల్లదియటంచుఁ గవీంద్రుఁడు నవ్వె నవ్వె నా
యన కతియింపుమా తిరుగ నన్నుఁ దదుక్తికి మెచ్చె విప్రుఁ డన్.
(౬. ౧౭3 వ. ప్ర. ౧౭౪ వ్రా. ప్ర.)

ఇట్లు "అప్పకవి. క. ఫ. ట. సజ్జ సవ్వ నాయున, అన్న ప్రభృతులు. సందర్భ శుద్ధికై 'సజ్జ' సవరించితిని" అని చివరలో వ్రాయించిరి. ఇది కళాపూర్ణోదయము ప్రథమాశ్వాసములోని [illegible] సందర్భము. ప్రథమాశ్వాసమున [illegible] వచ్చిన [illegible]. [illegible] రాజు [illegible] సవ్వన [illegible] ప్రథమాశ్వాసమున [illegible]. అది సద్వసము [illegible] యున్నది. [illegible] ముద్రితము లన్నిటను:-

"అ [illegible] సజ్జ సజ్జ నా
[illegible] విప్రుడన్."

అని యున్నది. [illegible] "[illegible]...[illegible] సజ్జ...[illegible] నాయన...[illegible] సందు" అను మార్పులతో సే లూరి [illegible] "[illegible]" మాత్రము గ్రహించి [illegible] గ్రహించినది. [illegible] ముద్రిత [illegible] చేసి, [illegible] దల [illegible] మొక్కటయు [illegible].

(4) కళాపూర్ణోదయము [illegible] సందర్భమున —

"ఎక్కడి [illegible]
తెక్కడి [illegible] తెక్కడి [illegible]
[illegible]
[illegible]. (౭ ౧౧ వ ప్ర)

ఇట్లు "తెక్కడి వెక్కడి, [illegible] టీకను [illegible]" అని పేజీక్రింద అడుగున వ్రాసినారు.

"ఎక్కడి వెక్కడి వాఙ్మతుల కందవు" (వా. ప్ర. బహూ. ప్ర)
"ఎక్కడి వెక్కడ ? వాఙ్మతుల కందవు" (సర. ప్రి. పాఠము)

ఈపాఠమే నూతనముద్రణము గ్రహించినది. ఈయువమాకల్పనలు, ఈయత్యుక్తులు వీనిదారి వీనిదే. ఆమెయందలి యువమే యసామగ్రిదాని దానిదే. అనఁగా 'ఎక్కడి వెక్కడ' అనుదానికి నీలోకమందలి యువమాత్యుక్తు లామె యవయవాదిసౌందర్యముమందు నిలువలే వని భావము. ఆభావమే వాఙ్మతుల కింబించిపోనంగు లంద వని కవి స్పష్టపఱచినాఁడు. కాఁగా,

క... "ఎక్కడి వెక్కడ ? వాఙ్మతుల కంద వింతిబెడంగుల్" అని నూతనప్రతిపాఠము వరిగనే యున్నది. ఇట 'వవరణ'తోఁచ బనిలేదు.

(5) నర్మసచివుని నర్మోక్తి సందర్భమున :-
"ఎన్నఁడైనను దొల్లి నీ కిపుడువోలె
నీమది న్నిల్వసాగనే యామృగాక్షి.
వెలవలువఁబట్టి దినమును వింత వింత
యైనయావకల్ చూడ మా కబ్బెఁగాక.
(౭ ౨౧ వా. సర. బహూ. ప్రతుల. పా)

"నీమది న్నిల్వసాగించి" వింతవింతలైన" అను భేదముతో మల్లాది ప్రతి. పా. ఇట వీరు "నిల్వసాగిజేయా మృ. క ఖ. నిల్చిచాగిజేయా మృ. గ. నిల్చిభోగిజేయా డ. పాఠము సందిగ్ధము. ఖ. టీక, జేయా= దొరా! అన్నది- తోఁచి ట్లు సవరించితిని" అని పేజీక్రింద చిత్తుగో వ్రాసిరి. "నీమది న్నిల్వసాగి జియ్యా! మృగాక్షి" అనుపాఠము వేలూరు తిరుపతి ప్రతులం దున్నది. గీత ప్రథమపాదము పైసీసపద్యము లోని కన్వయము. ఓజియ్యా! ఆమె నీమదిని నిల్చి వెలవలువఁబట్టి యిట్టివనులు మాకుఁ జూడ నబ్బె నని యభిప్రాయము. నూతనముద్రణ మీపైపాఠమునే గ్రహించినది. తోఁచినసవరణయందలి సాగించి, అను . పాఠమునకు ప్రమాణ మెటో ?

(6) మఱియు నీసందర్భముననే:—

"అమఅపుడోన మిట్లని యూర్పుఁ బొదివి
వీఁచుచున్నది యొట్లన్న వినుము దెలియ
దానఁ బరితప్త యయ్యె నూపానుభూతి
తనయు తదవాప్తి నీయూర్పు తావ నొందె

(౭. ౩౧. వా. బ. వ పా

"............ ఇట్లు నీయూర్పుఁ బొదివి,
వేఁపుచున్నది ....
......తదవాప్తి నీయూర్పు తావ మొందె. మల్లా. పా

ఇట నీవు. తదవాప్తి కన్నిట 'తదవాప్తి, నానవరత, అని చిత్తులో వ్రాయించిరి

"అమఅపుడోన మిట్ల నీయూర్పుఁ బొదివి
వేఁచుచున్నది ....
తనయు తదవాప్తి నీయూర్పు తావ మొందె"

అని మూలసముద్రణపాఠము. మల్లాదివారిట 'తవాప్తిని, అనాప్తిగా జేసియున్నారు అది యనవసరము. నీయూర్పు తామె నందుటచేఁ దా[illegible] మొందినది. అని చెప్పిన సరిపడును. అనఁగా నీహృదయము తామెనే తగిలి యుండుటచేఁ దావ మందె నని భావము. ఇచట 'నానవరత' ఏల?

(7) క్రముకకఁలోత్తరపురమున కాపేరు రాఁగలందులకుఁ గ[illegible] కారణము వివరించుచు నీక్రిందిపద్యము కవి చెప్పినాఁడు.

"ఫలముల్ హారిద్రవంక్రమిళితమణిశోభ స్వహింర్గ గృహాశ్రీ
గళసౌభాగ్యాభిశీతమితపురముపైఁ గంతముల్ మించి యొప్పన్'

(౭ ౧౧౦) మల్లాది వారి ప్రతులయం దీపాఠ మిట్లే గలదు.

ఇట కనుపునందు విళిత మైపమాణులు గలగృహాలక్ష్ములగళసౌభాగ్య మా ననుకరించునవై వచ్చుకిపండ్లగెలలతోఁ గూడినపోఁకచెట్లు శిరోభాగములు పురమపై మించి యుండుటచేఁ క్రముకకఁతములు పైఁబై గలపుర మని యాపేరు వచ్చిన దని భావము. కాని "సౌభాగ్యాభిశీ

కుమితపురము" అన్న పదమానమున గర్భ పొసఁగట లేదు. సౌభాగ్యము పట్టినయుండునది లేఁబోఁగ్రసూనము గాని పుష్పము కాదు. ఇట నూతనముద్రణమున "సౌభాగ్యాభిసితికుసుమం బుగ్రమైఁ గంఠముల్ మించి యొప్పన్" అను పాఠము గ్రహింపఁబడినది. ఈ పాఠమున పద్యము చక్కఁగ సరిపడ్డి యున్నది.

(8) [illegible] కళాప్రాప్త [illegible] లోకప్పు [illegible] గడిగి [illegible] —

"తమ [illegible]
[illegible]
శత్రుశరవృష్టి [illegible]
సన్నాహ [illegible] సన్నాహఖురము. ([illegible])


ఇచట "సామి [illegible] సన్నాహఁగ [illegible] ముద్రితము. అర్థసిద్ధికి సవరించిరి [illegible] అని పిళ్లాదివారు చిత్తులో వ్రాయించినారు.

"సన్నాహుఁగ దగ్రము [illegible] సన్నాహఖురము" అని బహారువార్ల పాఠము. "సన్నాహుఁగఁ దుర్గము ..." పాఠాన్తరము. నూతనముద్రితమున,

"శత్రుశరవృష్టి గాదు నా సామి కాన
సవ్వాటుఁగ వ్యగ్రము [illegible] సన్నాహఖురము" ([illegible])

అను పాఠము గ్రహింపఁబడినది. అనఁగా ఏకీభవమున యుద్ధములు వ్యూహములు మున్నగు సద్గ్రంథవృత్తములే యెఱుగుదును గాని సంతోషఘట్టముల నెఱుంగను కావుననే శత్రుశరవృష్టి ఆఁగుఁ జొచ్చురీతిఁ [illegible] చుటివి. ఇది [illegible] రమ్యమ్ము అని సర్వపదిపుడు సన్నాహ [illegible] ఇట పై నానవర గావలసి గలిగిన యర్థసిద్ధి యెట్టిదియో తెలియదు కాని "సవ్వాటుఁగ వ్యగ్రము" అనుచోట భావము స్పష్టము కాలేదు. ఇట్టిరీతినే చెప్పనెంచునో పూరనార్యుఁడంతపాడిపాడిగా పదిండుఁడని నా యూశయము.

తెనుఁగుబసవోదాహరణము.



పాల్కుఁరికి సోమనాథకవి ప్రణీతము.

ప్రథమావిభక్తి.

ఉ. శ్రీ గురులింగతత్త్వరుఁడ క్షేమజగన్నిధి, శుద్ధతత్త్వసం
యోగసుఖప్రపూర్తి వృషభోత్తమమూర్తి యుదాత్తకీర్తి ది
వ్యాగమమార్గవర్తి బసవయ్య కృపాంబుధి మాకు దివ్యసం
భోగములం బ్రసాదసుఖభోగములం గరుణించుఁ గావుతన్.

కళిక - మధురగతిరగడ.

వెండియుఁ ద్రిభువనవినుతి సమేతుఁడు
మండితసద్గుణ మహిమోపేతుఁడు
సురుచిర శివసమ సుఖసంధానుఁడు
పరమ పరాపర భరితజ్ఞానుఁడు
విదితానందాన్వితమానస్కుఁడు
సదమల విపులవిశాలయశస్కుఁడు
శ్రీ విలసితపద చిరతరభద్రుఁడు
[1]గావుత సాక్షాత్కాలియుగరుద్రుఁడు.

ఉత్కళిక.

భువనోప[1a]కార
సౌఖ్యాబ్ధిలోన
భవమోద[2]నీర
ముఖ్యుండై తాన
భక్తిసం[3]యోగ
నెలయుశుభకరుఁడు
ముక్తిసం[4]భోగ
[5]వలి విశ్వగురుఁడు

ద్వితీయావిభక్తి.

చ. వసి గొని మెచ్చఁ జేవి బసవా యను నీ సుకృతాక్షరత్రయం

(1) గావున (1a) కారా (2) నీరా (3) యోగా (4) భోగా (5) ఇల.

బెనఁగఁ బఠించె నేని గిరిజేశున కాతని వక్త్రగహ్వరం
బనద్భుత గేహ మన్న [1]యది యార్యులవాక్యము [2]నట్లగాపునన్
బసవన[3]పుణ్యమూర్తిఁ దలఁపంగదె చిత్తమ ! పాయు కెవ్వడున్.

కళిక- ద్విరదగతిరగడ.

వెండియును భక్త్యాభివృద్ధిఁ బెంచినవానిఁ
[4]జండమాయాచార [5]సరణిఁ ద్రుంచినవాని
సద్వైతవాక్యసంహారుఁడై చనువాని
విద్వత్తములఁ[6] గెల్చి వీరుఁడై మనువాని
మీమాంసకులముక్కు మిగులఁ గోసినవానిఁ
[7]దామసధ్వాంతంబు తగులుఁ బాసినవానిఁ
బెక్కుదైవంబులన్ పేరు మాపినవాని
నొక్కఁడే రుద్రుఁడన్ [8]సూక్తిఁ జూపినవాని

ఉత్కళిక.

ప్రకృతివాదము దుడిచి భూమిభారముఁ బాపఁ
వికృతివేషము [9]విడిచి గామించుగతిఁ జూప
సకలవాదుల నోర్చి నెమ్మిఁ జాలినవాని
సుకృతమార్గము దీర్చి మమ్ము నేలినవాని.

తృతీయావిభక్తి.

ఉ. జంగ[10]మపాత్రుచే సమయసన్మతుచే భవరోగవైద్యుచే
మంగళమూర్తిచే గరళమర్దనుచే ననమానశౌర్యుచే
లింగకుమారుచే బసవలింగముచే బసవయ్యచేఁ గృపా
సంగతుచేఁ బ్రసాదసుఖసౌఖ్యము నొందెద భక్తిఁ జెందెదన్.

కళిక-ద్విరదగతిరగడ.

వెండియును వేదోక్తవిలసచ్చరిత్రుచే

(1) యవి, (2) లట్లు, (3) బుణ్య, (4) బంధ, (5) పథము, (6) విద్వత్తముం, (7) తామస, (8) నియుక్తి, (9) బడిచి. (10) ము.

దండిభవబంధనలతా చయలవిత్రుచే
విధినిషేధాతీత వినుతైకగణ్యుచే
బుధజనప్రోద్గీత భువనాగ్రగణ్యుచేఁ
ప్రవిమల శివాచార భవ్యప్రసారిచే
భవిజన పరిత్యా[1]గభక్తి [2]భండారిచే
శివచిన్మయూ పరిచ్ఛిన్నప్రమోదిచేఁ
పరమార్థతత్త్వానుభవ సుఖాస్వాదిచే.

ఉత్కళిక.

స[3]న్నుతుల [4]గడి గట్టి
మన్ననల తుదముట్టి
ప్రమథకవిలియకెక్కి
విమలసంపద నిక్కి
శివలీల మెంతార
భువి బసవఁ [5]డనుపేర
మెఱయు సువిధజ్ఞుచే
నెఱయు తత్త్వజ్ఞుచే

చతుర్థీవిభక్తి.

చ. అతనిప్రసాదసౌఖ్యమున కంగము త్రిక్రిఁ గర్ణముల్ గుణ
స్తుతులకు జిహ్వయుం జరణతోయజ సంగతికిన్ మనంబు స
మ్మతగుణ దివ్యమూర్తికి సమద్కృతియున్ విధియించి కూ[6]డు న
ట్లతులితపుణ్యుఁడై నబసవయ్యకునై ప్రణమిల్లు చిత్తమా!

కళిక- ద్విరదగతిరగడ.

వెండియును నిర్మలపవిత్రగోత్రునకునై
పండిత[7]స్తవనైక పాత్రగాత్రునకునై
దురితభంజనకళాధుర్యచరితునకునై
పరవి నిష్ప్రవతాశ్చర్య భరితునకునై
సవిశేషవిమలగుణ జాలలోలునకునై
శివయోగసంధానశీల పాలునకునై

---

(1) త్యాగి. (2) బండారి. (3) న్న. (4) గరి. (5) బసవు. (6) కూడ.
(7) స్తవనీయ.

([1]భక్తిపేమంతిని ప్రాణనాథునకునై
భక్తగణసేవనవ్రతసనాథునకునై.)

ఉత్కళిక.

లింగచిహ్నలు మోచి లింగములుగాఁ [2]దెల్పి
దొంగ లుండఁగఁ జూచి జంగమేచ్ఛలు [3]సల్పి
కొంగులను బొదిగొన్న భవరోగహరునకై
వంగకాయలు మున్న శివరూపధరునకై.

పంచమీవిభక్తి.

చ. పొసవరి పోరుదూమకులపొం గణఁగించి వధించి మించి యు
ద్విసము ప్రసాదియై యనుభవించి జగంబుల నెల్ల మించి పెం
పెసఁగఁగఁ దేజరిల్లెడుమహిమ్మయశోనిధి గాన యెవ్వఁడున్
బసవనదండనాథువలనన్ [4]గడియింతుఁ బ్రసాదసౌఖ్యముల్.

కళిక - ద్విరదగతిరగడ.

పెండియును జగదేకవీరసత్తమువలన
బండారి[5]బసవనసత్పండితోత్తమువలన
వీరమాహేశ్వరాస్వీతవర్తనువలన
ఘోరసంసారసంక్షోభకర్తనువలన
సుకృతదుష్కృతశుభాశుభవిదూరగువలన
సకలనిష్కళతత్త్వసౌఖ్యపారగువలన
నాదవిద్యామహార్ణవవిహారునివలన
[6]నాదివృషభేంద్రావతారునివలన

ఉత్కళిక.

సారజీవన్ముక్తి త్రోవఁ బొండని పనుప
కారణం బగుభక్తి దైవజ్ఞలను మనుప

(1) ఈపాదములు, అసలు ప్రతిలో లుప్తములు. నాచే బూరితములు.
(2) దెల్పి (3) సల్పి. (4) గజి, (5) బండారు, (6) ఆదివృష. భే.

చేకూరు [1]సన్మతము   నోపుడుగునివలనఁ
ఏకలింగవ్రతము   భావహారునివలన

షష్ఠీవిభక్తి.

ఉ. దుస్తరకర్మభూసురులు దూషకులై కులమెత్తి పల్కుచున్
నాస్తికులౌచుఁ జూడ శివనాగయగారి గుణించి వారి శ్రీ
హస్తతలంబునందు విమలామృతధారలు వెల్లిఁ గుర్య నా
ర్యస్తుతి గాంచు నబ్బసవరాజున కేనతిభక్తి సేయుదున్.

కళిక - తురగవల్గనరగడ.

వెండి[2]యు సవికారసార విదితముదిత మేళనునకు
పండి నిండి పొలుపు పలుపు భక్తియుక్తిపాలనునకు
భవ్య సేవ్య శరణ చరణ పద్మ సద్మ ఖేలనునకు
నవ్య దివ్య లలిత గళిత నాదభేద [3]లాలనునకు
యమనియమ నిరంతరాంత [3a]రంగసాంగవర్తనునకు
సమిత శమిత విషమవిషయ హారి భూరికీర్తనునకు
[4]సత్యనిత్య భోగయోగ యంత్ర తంత్ర దూరగునకు
సత్య నిత్య శుద్ధ బుద్ధ సత్త్వ తత్త్వ పారగునకు

ఉత్కళిక.

మహిఁ బురాతనోక్తభక్తి   [5]సమత నెఱయ భువిని వెలసి
మహిత తత్త్వశక్తియుక్తి   ప్రమథశీల సొలసి మొలసి
యిమ్ముగొనఁగ లింగజంగ   యున్నగణవిరాజితునకుఁ
మవ్వున్న లెపుడు[4a]ప్రాణలింగ   [6]జెన్నబసవపూజితునకు

సప్తమీవిభక్తి.

చ. అసమగుణాఢ్యునందు శరణాగతవత్సలునందు జంగమ

---

(1) సమ్మతి మ్మేక. (2) యుం డ ? (3) లోలనునకు (3a) రాంగ (4) సత్య
(4a) ప్రాణలింగ మునకు (5) సమ్మతముగ (6) జన్న

వ్యసనమహిష్ఠునందు భవవారణ కా[1]రణునందు భక్తమా
నసపరిపూర్ణునందు గణనాథునియందు దయాపయోధి మా
బసవనియందు మాబసవపాత్రునియందు వసింపు చిత్తమా !

కళిక - హయప్రచారరగడ.

వెండియు [2]శివవీర్యునందుఁ
జండమదనశౌర్యునందు
దురితభయవిదూరునందు
సరస[2a]భక్తిసారునందు
సుకరశరణసూత్రునందు
సకలవిషయజై[3]త్రునందు
భువనసత్ప్రబుద్ధునందు
శివగణప్రసిద్ధునందు.

ఉత్కళిక.

శరణజనుల[3a] నమసి నంగ
పరపుఁబనుల తముగ లింగ
[4]మనము తనువు నిజమునందు
ధనము తగవు విజయునందు

సంబోధన ప్రథమావిభక్తి.

చ. ఎసఁగ లలాట వహ్నిఁ గుసుమేషు దహించినకాలరుద్ర ! మున్
గసిమసి [5]చేసి దక్షునిమఖంబు హరించిన వీరభద్ర ! యి
వ్వసుమతిఁ బుట్టి భక్తజనవశ్యుఁడ వైనకృపాసముద్ర ! రూ
బసవ! భవత్ప్రసాదసుఖ భాజనుఁ జేయవె నన్ను నర్మిలిన్.

కళిక - (తురగవల్గన రగడ.)

వెండియును నమస్త్రిలోకవిదితవిపులభక్తి బీజ !

---

(1) రణమందు (2) సుశివా (2a)భక్త (3) జైత్ర (3a) పతుపు (4) తగవు తనువు ధనము మనము (5) సిఁజేసి.

దండి తేంద్రియప్రచండతరళవిషమ గుణసమాజ !
జంగమప్రసాదభోగ సారసౌఖ్య శరధిమగ్న !
లింగసంగతానుభావ లీలశరధి [1]సంవిలగ్న !
అతులసకల భువనపావనావతార పుణ్యమూర్తి !
సతత వితతవిమలతత్త్వ సారసౌఖ్య [2]కరిహృతార్తి !
భవభయప్రహారదూర భవ్యసులభ సుకృతికాయ !
[3]దివిజబృంద వందిత ద్వితీయ శంభునామధేయ!

ఉత్కళిక.

పరమగురుమతానుకూల ! శ్రీవృషేంద్రదివ్యమూర్తి !
భరితసుగుణ గతివిలోల ! శైవసమయచక్రవర్తి !
లింగపూజనా విధేయ ! భక్తిసత్క్రియాధురీణ !
జంగమా[4]ర్చనానపాయ ! [5]భుక్తిముక్తిదప్రవీణ !

సార్వవిభక్తికము.

ఉ. నీవు దయాపయోనిధివి; నిన్ను నుతించినఁ గల్గుభక్తి; నీ
చే వరవీరశైవరతి చేకుఱు నీ కయి యిత్తుఁ గబ్బముల్
నీవలనం గృతార్థత జనించును నీకు నమస్కరింతు [6]నీ
భావమునందునుండి నను బా[7]పకుమీ బసవయ్య ! వేఁడెదన్.

పాల్కురికి సోమనాథకవి తెలుఁగున నొకటి సంస్కృతమున మఱియొకటి బసవోదాహరణముల రచించియున్నాఁడు. వానిలో మొదటిదానిని బ్రథమమున బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు పరిష్కరించి ప్రభవసంవత్సరమున 'భారతి' మాఘమాస సంచికలోఁ బ్రకటించి యున్నారు. రెండవది నేనును మిత్రులు శ్రీనిడుదవోలు వేంకటరావుగారును బరిష్కరించి "ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక" సం 32 సం 3-4 లోఁ బ్రకటించి యున్నాము. తెలుఁగు బసవోదాహార

(1) శరధినోవిలగ్న. (2) జనహితార్తి. (3) దివ్య. (4) జంగమార్చకా. (5) భక్తి. (6) నా. (7) బాయకుమీ.

ణము ప్రకటించుటలో శ్రీ ప్రభాకరశాస్త్రిగారు తమపరిష్కరణమును లెస్సగా నిర్వహించినట్లు కానరాదు. ప్రాయశః ప్రాచ్యలిఖిత పుస్తకాలయమున నిందుకుఁ బ్రత్యంతరములు లేకుంటచే దొరికిన యేకప్రతిని బట్టియే యిం దున్నదున్నట్టుగా వీరు ప్రకటించినట్లు తోఁచుచున్నది. అందువలననే కాఁబోలు వీరు ప్రకటించిన యీ కృతిలోఁ గొన్నితావుల గణభంగములు, ప్రాసదోషములున్నగునవి కాన్పించుచున్నవి. మచ్చున క్రింది దృష్టాంతములఁ జూచునది.

ప్రథమావిభక్తియందలి యుత్కళిక.

“భువనోపకారా భవమోదవీరా, భక్తిసంయోగా-ముక్తిసంభోగా”

ఇందు పాదాంతము లందలి దీర్ఘములు హ్రస్వము లయి యుండవలెను. లేనిచో రెండవగణములో మాత్ర లెక్కువయి గణభంగము కలుగును.

ద్వితీయావిభక్తియందలి కళిక.

పెంచి మును భక్తాభివృద్ధిఁ బెంచినవాని- బంధమాయాచారపథముఁ ద్రుంచినవాని- (ప్రాసభంగము.)

షష్ఠీవిభక్తియందలి యుత్కళిక.

సమ్మతముగ భువిని వెలసి- ప్రమథలీల సొలసి మొలసి- (ప్రాసభంగము.)

సప్తమీవిభక్తి కళిక.

పెంపియు శివార్చ్యునందు- (యతిభంగము.)

సంబోధనప్రథమయందలి కళిక.

భవభయప్రసారదూర- భవ్యసులభ సుకృతికాయ
దివ్యబృందవందిత ద్వి-తీయశంభునామధేయ.

(ప్రాసభంగము.)

ఇట్లే యితరస్ఖాలిత్యములు మఱికొన్ని యందందుఁ గలవు. కట్టకడపటి సార్వవిభక్తికద్వయములో “నాభావమునందు నుండి నను బాయ

కుమీ..." అనుచోట సప్తమీవిభక్త్యంతపదము బసవవాచకముగా లే దనియు "నీయందు" అని యావద్యమునఁ జేర్పఁ గుదుర దనియుఁ బద్యపాఠము సరి గాదేమో యనియు శ్రీశాస్త్రిగారు తమయవతారికలో వ్రాసి యున్నారు. ఇక్కడ సోమనాథునిపాఠము బసవవాచకముగానే "నీభావమునందునుండి ననుఁ బావకుమీ" అనియైయుండునని నాయభిప్రాయము. ఈకారణములచే నీబసవోదాహరణమును శుద్ధముగఁ బరిష్కరించి మరలఁ బ్రకటించుట యవసర మని చిరకాలమునుండి నేను దలంచు చుంటిని. కాని దీనికి వ్రాఁతప్రతులు నాకులభింప లేదు. అందుచే శ్రీ ప్రభాకరశాస్త్రిగారు ప్రకటించినదానినే మాతృకగా గ్రహించి సోమనాథుని ప్రయోగసంప్రదాయముల ననుసరించి సాధ్య మయినంత వఱకుఁ గవిపాఠముల గుర్తించి పునర్ముద్రణ మొనర్చుట మంచి దని సంస్కృతబసవోదాహరణ ప్రకటనానంతరము దీని నిప్పు డిట్లు ప్రకటించితిని. నేఁజేసిన మార్పులు తెలియుటకై శాస్త్రిగారి ప్రథమ ముద్రణ పాఠముల నడుగునఁ జూపినాఁడను.

కళిక లేయే రగడలక్షణములకు సరిపోవునో కూడ సూచించితిని. సప్తమీవిభక్తి యుత్కళికలో 5, 6, 7, 8, పాఠము లందలి యర్థము సంగతముగా లేదు. కవిపాఠము లింకను విచారణీయములు.

బండారు తమ్మయ్య.

దర్శనసమీక్ష.

సాహిత్యశిరోమణి, భాషాప్రవీణ
చిలుకూరి వీరభద్రశాస్త్రి

(అనువృత్తము)

ఆస్తిక దర్శనములు.

రామానుజదర్శనము.

ఇది విశిష్టాద్వైతదర్శన మనియు వ్యవహరింపఁబడును. చిద్విశిష్టుఁడు (చేతనముతోఁ గూడినవాఁడు) నచిద్విశిష్టుఁడు (జడముతోఁ గూడినవాఁడు) నగు నీశ్వరున కైక్య మని దానియర్థము. చిదచిద్విశిష్టమగు బ్రహ్మ మొకఁడే తత్త్వమని ఫలితము. లేదా 'విశిష్టంచ విశిష్టంచ విశిష్టే. విశిష్టయో రద్వైతం', అనువ్యుత్పత్తిచే నొకవిశిష్టపదమునకు స్థూలచిదచిద్విశిష్టబ్రహ్మము (కార్యము) అర్థము. రెండవపదమునకు సూక్ష్మచిదచిద్విశిష్టబ్రహ్మము (కారణము) అర్థము. ఆరెంటికి (కార్యకారణములకు) నభేదము అనియర్థము

ఈదర్శనమునఁ బ్రధానముగ మూఁడు తత్త్వము లంగీకరింపఁబడినవి 1. చిత్తు (చేతనము) 2. అచిత్తు (జడము) 3. ఈశ్వరుఁడు, అని. చేతనుఁడగు జీవుఁడు అనుభవించువాఁడు. అచిత్తగు జడజాతము జీవునకు భుజింపఁదగినది. ఈశ్వరుఁడు జడచేతనములు రెండిటి కంతర్యామియై (లోనున్నవాఁడై) వాని నాయాయిక్రియలయందు నియమించును. ఈశ్వరుఁడు సజాతీయ-విజాతీయ-స్వగతరూపములగు భేదములతోఁ గూడిన వాఁడు. ఈయీశ్వరుఁడు జీవజడములనువ్యాపించి యుండుటచే 'ఆత్మ' యని చెప్పఁబడు. దేని నెయ్యది వ్యాపించియుండునో దాని కావ్యాపించిన దాత్మ యగును గదా. అట్టి యాత్మకు (ఈశ్వరునకు) చేతనజడములు రెండు స్థూలసూక్ష్మావస్థలయందు శరీరములై యుండును.

అచిత్తునకు (జడమునకు) స్థూలావస్థ యనియు సూక్ష్మావస్థయనియు రెండవస్థలు కలవు. స్థూలావస్థను బొందుటయే పరిణామము. చిద్ద్రవ్యమునకు (జీవునకు) స్వరూపమునందు మార్పులు లేవు. దాని ధర్మములగు జ్ఞానాదులకుఁ గర్మచే సంకోచవికాసములు కలుగును. ధర్మమగు జ్ఞానముకూడ నొకతత్త్వము. చేతనుఁడు జ్ఞానిరూపద్రవ్యము. జ్ఞానమునకు జ్ఞానికి దీపమునకుఁ గాంతికివలె ధర్మధర్మిభావము. దీపకాంతికివలె ధర్మభూతమగు జ్ఞానమునకు కర్మావరణముచే వృద్ధిహ్రాసములు కలుగును.

సూక్ష్మావస్థయందు నచిద్ద్రవ్యమునకుఁ జిద్ద్రవ్యమును, చిద్ద్రవ్యమునకుఁ బరమాత్మయు, నను నీసమూహము కారణము. స్థూలావస్థయందు విశిష్టసంఘాతరూపమయి కార్యరూప మగును. ఈరీతిని విశిష్టమయినది కార్యమగుటవలనను కారణమగుటవలనను బ్రహ్మమే ముఖ్యతత్త్వము.

అచిత్తగుతత్త్వము సత్త్వరజస్తమోగుణాత్మకము. ఇది నిత్యవిభూతికంటెఁ గ్రిందనుండి వ్యాపకమయి యెల్లపుడు పరిణామముతోఁ గూడియుండును. సుఖదుఃఖమోహాదుల కిదియే హేతువు కావున మోక్షము పొందఁగోరువారికిఁ బరిత్యజింపఁదగినది.

వీరిమతమున చేతనులు (జీవులు) నిత్యులు, అణుపరిమాణులు, స్వయంప్రకాశులు, జ్ఞానానందస్వరూపులు, జ్ఞానగుణోపేతులు, ఏకరూపులు, భగవంతునకు శేషభూతులు.

ఈశ్వరుఁడు చిత్తును అచిత్తును నిర్వహించును. చేతనమును నిర్వహించుట యనఁ జేతనములచే నాశ్రయింపఁబడి వారివారి యధికారానురూపముగా ఫలముల నిచ్చుట. అచేతనమును నిర్వహించుట యనఁగా నాయాయికర్మల కనుగుణముగా భోగ్యముగాను, భోగసామగ్రిగాను, భోగస్థానముగాను నచిత్తును బరిణమింపఁజేయుట. ఈవిధమున నీశ్వరుఁడు జగజ్జన్మస్థితిలయహేతువయి చేతనాచేతననిర్వాహకుఁడు.

సంసారులకు సంసారహేతువు, ముముక్షువులకు మోక్షహేతువు నగును. అతఁడు నిత్యుఁడు, విభువును, అతనినామము వాసుదేవుఁడు.

అతఁడు పరమకారుణికుఁడు, భక్తవత్సలుఁడు పరమపురుషుఁడును. అతఁ డుపాసకులకు నాయాయుఫలముల నిచ్చుటకై తనలీలచే ౧. అర్చ ౨. విభవము 3. వ్యూహము ౪. సూక్ష్మము ౫. అంతర్యామి, యను విభాగముల నాశ్రయించును. అందుఅర్చ-ప్రతిమాది. విభవము-రామాద్యవతారము. వ్యూహము-వాసుదేవుఁడు;సంకర్షణుఁడు,ప్రద్యుమ్నుఁడు, అనిరుద్ధుఁడు అనునది. సూక్ష్మము - షడ్గుణసంపూర్ణమగు బ్రహ్మము. అంతర్యామి-సకలజీవనియామకుఁడు. వీనిలో పూర్వపూర్వమూర్త్యుపాసనచే నుత్తరోత్తరమూర్త్యుపాసనమునం దధికారము లభించును.

అతనియుపాసన 1. అభిగమనము 2. ఉపాదానము 3. ఇజ్యా 4. స్వాధ్యాయము 5. యోగము. అని యైదువిధములు. ఇదియే పాంచరాత్రుల కభిమతము. అందు అభిగమనము - దేవతాస్థానాదులను దుడుచుట, అలుకుట, ముగ్గుపెట్టుట. ఉపాదానము - గంధపుష్పాది పూజాద్రవ్య సంపాదనము. ఇజ్య-దేవతాపూజ. స్వాధ్యాయము-నామానుసంధానుపూర్వకమంత్రజపము, వైష్ణవసూక్తస్తోత్రపఠనము. నామసంకీర్తనము, తత్త్వప్రతిపాదకశాస్త్రాభ్యాసము. యోగము- దేవతననుసంధించుట.

ఈమతమున జీవుల కనాదిపుణ్యపాపరూపమగు కర్మబలముచే జ్ఞానమునకు సంకోచము, తన్మూలకమగు దేవతిర్యఙ్మనుష్యాదిదేహసంబంధము, సంసారము కలుగును. ఫలమును గోరక కర్మల ననుష్ఠించుటచేఁ బుణ్యాపుణ్యకర్మసంబంధమువలన నివృత్తి యయి మోక్షము లభించును.

మోక్షమునందు జీవులకుఁ గర్మ మరలుటతోడనే జ్ఞానసంకోచమునకుఁ గారణము లేకపోవుటచే జ్ఞానము విస్తృతమై యుండును. మఱియు మనోరథానుసారముగా సర్వజ్ఞులు, సర్వానుభవశీలురు, నయి

యుందురు. తమయిచ్ఛచే గ్రహింపఁబడిన యనేకాకారములు కలవారయి, శరీరముతోఁ గూడియుఁ గూడకయు తమకు మిక్కిలియుఁ గోరఁదగిన లక్ష్మీనారాయణకైంకర్యము నొంది అతనిగుణములు కలవారయి యుందురు. కర్మబంధరూపమగు సంసారమును మరల నొందరు. సర్వలోకసంచారము కలవారయి యుందురు.

మతసంగ్రహము.

ఈమతమువారు మాయావాదమును గాని వివర్తవాదమును గాని యంగీకరింపరు. పరిణామవాదము నంగీకరింతురు. ఖ్యాతిని సమర్థించెదరు. జీవన్ముక్తి యనుదాని నొప్పుకొనరు. మోక్షావస్థయందుఁ గూడ జీవ బ్రహ్మములకు భేదమే యుండునని యందురు.

పూర్ణప్రజ్ఞ దర్శనము.

ఆత్మతత్త్వమును దెలుపుటయం దెవనికి నిశితమగు ప్రజ్ఞ కలదో యట్టి మధ్వాచార్యుఁడు పూర్ణప్రజ్ఞుఁ డని చెప్పఁబడును. ఈతనిచే రచింపఁబడిన దర్శనము 'పూర్ణప్రజ్ఞదర్శనము.' ఇదియే మధ్వదర్శన మనియుఁ జెప్పఁబడును. ఈ పూర్ణప్రజ్ఞాచార్యులు వాయువునకు మూఁడవ యవతార మని తన్మతానుయాయుల యభిప్రాయము. ఈవిషయ మీ క్రిందిశ్లోకమున నిట్లు చెప్పఁబడినది.

శ్లో. ప్రథమస్తు హనూమా న్స్యాత్ ద్వితీయో భీమ ఏవచ,
　　పూర్ణప్రజ్ఞ స్తృతీయశ్చ భగవత్కార్యసాధకః.

"మధ్వో యస్తు తృతీయ మేత దమునా గ్రంధః కృతః కేశవే."
వాయుదేవుని మూఁడవయవతారము మధ్వాచార్యులు. ఇతఁడు కేశవార్పణబుద్ధిచేఁ భారతతాత్పర్యనిర్ణయ మనెడి గ్రంథమును రచించిన నియము మనకుఁ దెలియవచ్చుచున్నది.

వీరిమతము 'ద్వైతము', "ద్విధా ఇతం, ద్వీతం, ద్వీతమేవద్వైతం; ద్వీతస్యభావోవాద్వైతం" అనెడి వ్యుత్పత్తివలన'ద్వైత'మనఁగా భేదము. ఆభేద మయిదు విధములు. 1. జీవేశ్వరభేదము. 2. జడేశ్వరభేదము.

3. జీవజడ భేదము. 4. జీవులకుఁ గల పరస్పరభేదము. 5. జడముల పరస్పరభేదము, అని. ఈభేదము నాశములేక యెల్లకాలమునందు స్పష్టముగాఁ గన్పట్టుచుండుటచే ననాది యని చెప్పఁ బడును. లోకమున నేది యెప్పుడు ననుభూయమానమగుచుండునో (సత్యమో) దాని నస త్యము (కల్పితము) అనుట పొసఁగదు. కల్పితము (అయథార్థము) ఎల్ల కాల మనుభూయమానమగుట దుర్ఘటము ఏది యుత్పన్నమగునో యది నశించుట నిశ్చయము. ద్వైతము (భేదము) లేనే లేదనువారి మతము గ్రుడ్డిమతముగాఁ దెలియవలయు నని వీరియభిప్రాయము. ఇది యం తయు నీక్రిందిశ్లోకములందు స్పష్టముగాఁ జెప్పఁబడి యున్నది.

శ్లో॥ జీవేశ్వరభిదాచైవ జడేశ్వరభిదా తథా
జీవభేదో మిథశ్చైవ జడజీవభిదా తథా
మిథశ్చ జడభేదో యః ప్రపంచో భేదపంచకః
సోఽయంసత్యోఽప్యనాదిశ్చ సాదిశ్చే న్నాశ మాప్నుయాత్
నచ నాశం ప్రయాత్యేష నచాసౌ భ్రాంతికల్పితః
కల్పితశ్చే న్నివర్తేత నచాసౌ వినివర్తతే
ద్వైతం నవర్తత ఇతి తస్మా దజ్ఞానినాం మతం.

వీరిమతము నకుకనష్టంభకముగా నీశ్రుతిని జెప్పెదరు. "సత్య మాత్మా, సత్యో జీవః, సత్యం భిదా, సత్యం భిదా, సత్యంభిదా, మైవా రువణో, మైవారువణో, మైవారువణ్యః" అని. అనగాఁ బరమాత్మ సత్య ము. (త్రికాలాబాధ్యుఁడు) జీవుఁడు సత్యుఁడు. జీవేశ్వరులకు భేదము సత్యము. అరుభిః=దుష్టైః వన్యః భజనీయః నభవతి, దుష్టజనులచే నీశ్వ రుఁడు సేవింపఁదగినవాఁడు కాఁడు అనుట. ఇట సత్యం భిదా అనియు, మైవారువణ్యః అనియు ముమ్మాఱు చెప్పుటచే నభేదగంధ మెంతమాత్ర ము పొసఁగకుండుటయే కాక భేదమునకు సత్యత్వము దృఢీకృత మని యందురు.

ఎవఁ డెవనిని సేవించునో యాసేవకుఁడు సేవింపఁబడురాజాదుల కంటె భిన్నుఁడయి యుండుట లోకమున విదితమే. అటులనే జీవులచే సేవింపఁబడు నీశ్వరుఁడు జీవునికంటె భిన్నుఁడు అను ననుమానముచేతను జీవేశ్వరులకు భేదము స్పష్టముగాఁ దెలియుచున్నది. మఱియు లోకమున జనుఁడు మిక్కుటముగ ధనము గోరి రాజు నుపసర్పించి యాతని గుణాతిశయమును గీర్తించి ప్రార్థించినపుడె యారాజు సంతుష్టుఁడై యాతనిమనోరథమును నెఱవేర్చును. అటులు కాక నీరాజ్య మంతయు నా కొసంగు మఱియు, నీవు నేను నొకటే యని యనిన రాజక్రోధమునకుఁ బాత్రుఁడగుటయే కాని లాభ మెంతమాత్రము పొందకపోవుట నిశ్చయము. కావుననే పెద్దలు

శ్లో. ఘాతయంతి హి రాజానో రాజాఽహమితి వాదినః
దదత్యఖిల మిష్టంచ స్వగుణోత్కర్ష వాదినాం.

అని చెప్పుదురు. గొప్పవారలతో నీచుఁడు సమముగా నుండెదనని యనుకొనుటకూడ గొప్పవారల కపకృతి నొనరించుటయే. అట్టియెడ వారితో నభేదమును సంపాదింపఁగోరుట గగనకుసుమావచయేచ్ఛవంటిది. కావున జీవేశ్వరులకు నభేదమనునది దుర్ఘటము.

వీరలు "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి," యనుశ్రుతి "యజమానః ప్రస్తరః, సంపూజ్య బ్రాహ్మణం భక్త్యా శూద్రోపి బ్రాహ్మణో భవేత్" మొదలగు తావులయందువలె బ్రహ్మవేత్త బ్రహ్మవంటి వాఁడు, శ్రేష్ఠుఁడు, అనురీతి నర్థవాద మని యందురు. తత్త్వమసి, అను శ్రుతియు భేదప్రతిపాదకము. తస్య త్వం, తత్త్వమ్మను వ్యుత్పత్తిచే నీశ్వరునకు నీవు దాసుఁడవు, అని యర్థమువలన సేవ్యసేవకభావము దెలుపుచున్నదని యందురు పూర్వము చూపినయనుమానముచే సేవ్యసేవకులకు భేదము స్పష్టము కదా?

మఱియొకతీరున నీశ్రుతి భేదమునే చెప్పును. 'ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో', యనుశ్రుతిలో 'ఆత్మా అతత్ త్వం' అని పదచ్ఛేదము చేసి

కొనవలయును. ఎవఁడు స్వాతంత్ర్యాదిగుణయుక్తుఁడో యతఁడు పరమాత్మ. నీవుమాత్రము అతత్ = ఆ యీశ్వరునికంటె భిన్నుఁడవు, పరాధీనుఁడ వగుజీవుఁడవు. ఈవిధమున సేవ్యసేవకభావ ముండుటంజేసి జీవేశ్వరులకు భేదము సతత మని యందురు.

ఈశ్వర (హరి) సేవ వీరిమతమునముఖ్యతమము. ఆసేవ ౧. అంకనము ౨. నామకరణము ౩. భజనము అని మూఁడువిధములు.

అందంకన మన - శంఖము, చక్రము మున్నగు నారాయణుని యాయుధముద్రలను ధరించుట. దీనికి "అతప్తతనూర్న తదామో అశ్నుతే" అనియెడు శ్రుతి మూలము. ఎవఁడు తప్తముకాని (కాల్పఁబడని) శరీరము కలవాఁడో వాఁడు ఆముఁడు కల్మషసహితుఁడు కావున వాఁడు విష్ణుపదమునొందుట కర్హుఁడుకాఁ డని పైశ్రుతి కభిప్రాయము. తప్తముద్రాధారణ మీమతమునఁ గడు ముఖ్యము. బ్రహ్మాండపురాణమునం దీవిషయ మిట్లు చెప్పఁబడినది.

శ్లో॥ కృత్వా ధాతుమయీం ముద్రాం తాపయిత్వా స్వకాం తనుం,
చక్రాదిచిహ్నితాం భూప ధారయే ద్వైష్ణవోత్తమః. అని.

నామకరణమన-పుత్రులను కేశవుఁడు, నారాయణుఁడు, మున్నగుపేరులచే వ్యవహరించుట. ఈరీతిని పేరిడుటచే నిరంతరము నారాయణనామస్మరణ మగు నని తలఁచెదరు.

భజనము-కాయిక, వాచిక, మానసిక, భేదములచే మూఁడు విధములు. అందు వాచికభజనము- సత్యము, హితము చెప్పుట, స్వాధ్యాయాధ్యయనము. దానము, పరిత్రాణము, పరిరక్షణము, కాయికభజనము. దయ, స్పృహ, శ్రద్ధ మానసికభజనము. ఈత్రివిధమగు భజనమునకు విష్ణుని ప్రీతునిగా నొనర్చుటయే ప్రయోజనము.

(సశేషము.)

దీపాలవారి 'జితకాశి'

దువ్వూరి సూర్యనారాయణశాస్త్రి.

జితకాశి యనునది శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు చేమకూర వెంకటకవి సారంగధరచరిత్రమునకు వ్రాసినవ్యాఖ్యానగ్రంథము. లోఁగడ వేదము వేంకటరాయశాస్త్రిగారు వ్రాసినవ్యాఖ్యానమునందలి ప్రమాదములను సరిచేయుచు వీరు వ్రాసినగ్రంథము 500 ల పేజీలకు మించినది. ఇం దనేకనూతనవిచిత్రవిషయములు పాఠకులు గ్రహింపఁగలరు. శబ్దస్వరూపము నిర్ణయించుటలో శ్రీ పిచ్చయ్యగారు కొన్ని చోట్ల శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువును గూడఁ బ్రమాణీకరించుచు వచ్చిరి. కాని యచ్చటచ్చట శ్రీసూర్యరాయాంధ్రనిఘంటువుపైఁ గొన్ని లోపము లున్నట్లు వీ రారోపించి చూపిరి. ప్రకృత మావిషయములను మాత్ర మెత్తి సూర్యరాయాంధ్రనిఘంటువ్యాదయమును వెలువరింపఁబూనుటయే యీవ్యాసమునకు ముఖ్యోద్దేశము.

(1) "శా. పా. కొండఁజేయు, ఇదితప్పు. కొండచేయు అని క్రియ. గొప్పచేయు అని యర్థము. కొండచేయుట యనఁగా కొండంత (గొప్ప) చేయుటగాని కొండను చేయుటగాదు. చూ. జితకాశి 343 పుట.

ఇట సారంగధరలోని పద్య మిది.

"గట్టిచన్గవ చేత ముట్టి చూచెద నన్నఁ
జెలి యడది యొకకొండ చేసికొనదు. 2-226."

N. B. ఈవ్యాసమున సూ. ని. అనఁగా శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటువును, శ. ర, అనఁగా శబ్దరత్నాకరమును, బ్రౌ. అనఁగా బ్రౌనుదొరగారి నిఘంటువును. పూ. ము. పా. అనఁగా పూర్వముద్రితపాఠము అనియు, శా. పా. అనఁగా. వేదం వేంకటరాయశాస్త్రిగారి పాఠమనియు గ్రహించునది.

పై పద్యమునఁ బిచ్చయ్యశాస్త్రిగారిమతప్రకారము 'కొండ చేయు, ఏకముగాఁ జేసికొనినచో "ఒక" పదమున కన్వయమేది? శా. పా. యే బాగున్నది. అప్పుడు 'ఒక' కు కొండతోనే సంబంధము, అంతేకాక వీరిమతప్రకారము తక్కినపాదములందలి క్రియలు "గగనంబు చేయు, బంగారు చేయు" మున్నగు నవేకక్రియ లనఁ జెల్లునా?

"కొండఁజేయు" అనియే సూ. ని. పా. మఱియు నందు "కొండఁ జేయు=పెద్దచేయు, అనికూడా ఉన్నది. పెద్దఁజేయు అనమి యెందున నో?" అనియుఁ బ్రశ్నించి యున్నారు. చూ. జతకాళి. ౩౪౩ పుట. ఇది విక్రమార్కచరిత్రయందలిపద్యవిషయము.

"కొండలెల్లను దను గొండఁజేయు" అని యందలి పద్యము. కొండఁజేయు, కొండ చేయు లెట్లున్నను, ఇందలి కర్మపదమగు 'కొండ, జడవాచక మగుటచేఁ బ్రథమయుఁ గావచ్చును. ద్వితీయయుఁ గానగును. ఇందు తప్పేమి? మఱియు,

"గొప్పంజేయు, అనుటలోఁ గల దోషమెట్టిదో 'కొండంజేయు' అనుటలోఁగల దోషమును నట్టిదే" అన్నారు. వీరిదృష్టిలో 'కొండ, గొప్ప అనునవి, యొకజాతివా? మఱియు.'

"కొండచేయుట అనఁగా కొండంతచేయుట గాని కొండనుచేయుట కాదు." అని వ్రాసియున్నారు. ఇట కొండశబ్దము గౌణలక్షణచే "అగ్నిర్మాణవకః" ఇత్యాదులందువలె 'పర్వతసదృశము' అను నర్థమిచ్చును. ఇఁక నేకపదముగా గ్రహించినవీరిపక్షమున 'ఒక కొండ చేయు, అను సముదాయము నేకపదముగా గ్రహింపవలెను. ఒక పదమును పృథక్కుగా స్వీకరించినవీరిమతమున అభేదసంబాధముచే నేకదేశాన్వయము సంభవించును. 'కొండన్' అనునది పృథక్పద మనిన యెడల దోషము కనుపట్టదు. పెక్కుగుణము లున్నవి.

(2) "శ్రా. పా. ఛీరాంది సమ్మకముచేత వావిళ్ల వారే కాదు సూ. ని. కూడా 'మరుబాముల' అనియే అన్నది. చూ. ఉటియ. చూ. జితకాశి 347 పుట."

ఇట వీరి యాక్షేపణ మేమి యన—

"మరుబాములనఁగా మన్మథబాధలు. పరపురుషుఁడు తన్నంటిన యవమానమున కోరువఁజాలక గొంతు కోసికొనఁబోవుచున్న స్త్రీ, నేను మరుబాముల పడలేననునా? 'మఱిబాము' లని సరియైన పాఠము. పూ. ము. న నున్నది." అని వివరించియున్నారు. శ్రీ పిచ్చయ్య శాస్త్రిగా రిట ప్రకరణము గమనింపరైరి. ఇట వీరి పాఠముకన్న ప్రాఁత పాఠమే సర్వథా పరిపుష్టము ఎట్లన రెండవయాశ్వాసము 235 వ పద్యము చిత్రాంగిది. 236 వ పద్యము ప్రకృతము ఇందు అని, అని, అను పదములు రెండున్నవి. ఇందు మొదటి అని, పైపద్యార్థమును బరామర్శించుచు. మిగిలినపద్య మంతయుఁ గవి చెప్పినది ఇది గమనింపక 'గొంతుకోసికొను స్త్రీ... ...నేను పడలేననువా?" అని పిచ్చయ్య శాస్త్రిగారు వ్రాయుదురు. ఇట అనునది స్త్రీయా? కాదు కవి.

ఇఁక "మరుబాములఁ బడలేనని కైదువు నస్సిదాఁటు నాయితము బలెన్" అనునది కవ్యుక్తిలో నుత్ప్రేక్ష. మన్మథుని బాములు పడలేనని కత్తి లాగుకొనిపోవు సన్నాహమో యనునట్లు పెనఁగు నామెచేకత్తిని విడిపించి రాజును. అని యన్వయము. ఇట 'మఱిబాములు' ఏల? ఈసందర్భమును గమనించియే సూ. ని నిర్దుష్టపాఠమును గ్రహించినది. మరుబాము లనుటలోనే స్వారస్య మున్నది.

(3) "N.B. సూనిలో 'దొంగలాఁ బొడిచిన' అని ముద్రితమైనది. ప్రమాదము. 'దొంగలానవొడిచిన, కళాపూర్ణోదయము 3 ఆ. శ, ర. అని వ్రాసిరి. చూ. జితకాశి 411 పుట"

ఈవిషయము సూక్ష్మముగాఁ బరికింపవలసినది. ఆనపోసుచు అను పదమునకు అజ్ఞాపించు, అను నర్థముననే కవులప్రయోగములున్నవి. ఇది

శబ్దపల్లవము. ఇదియు సూర్యరాయాంధ్రనిఘంటువునఁ జూపఁబడినది. ఇఁక సూ. ని. లో 'ఆన' అను దానికిఁ గళాపూర్ణోదయపద్య మిచ్చి 4 వ యర్థము, ఆజ్ఞాముద్ర, అని వ్రాయఁబడినది. అట "ఆనఁబొడుచు" అనియే పాఠము, ఇది ప్రమాదమని విమర్శకుల యభిప్రాయము ఇట 'ఆన, పొడుచు, అను నవి వ్యస్తపదములుగా గ్రహించినప్పుడే ప్రకృత పద్యార్థము ప్రకరణానుకూల్యము నందును. అట్లుగాక యేకపద మనుకొని 'ఆజ్ఞాపించు, అను నర్థమున గతార్థము చేసినచో, ఆజ్ఞాపించుట వ్రాఁతపూర్వ మైనదిగాన, ఆయాన దొంగిలించుటయుం నప్రయోజకము. అట్టియాజ్ఞ యున్నను లేకున్నను దొంగకుఁ దెలియునదిగాదు. ఇఁక ముద్రామాత్రకాజ్ఞ యున్నచో సజాతీయుల కది గ్రహించుటలో నివర్తకముగా నుండును. ప్రకృత మదియున్నను దొంగిలించువానికి బాధకము కానేర దనునభిప్రాయ మీప్రకరణమున కనుగుణము. దానిని స్ఫుటముఁజేయుటకే సూ. ని. కళాపూర్ణోదయపద్యములోని దానిని పదద్వయముగా నిశ్చయించి 'ఆన' లోఁ జూపినది. కళాపూర్ణోదయము నందలి ప్రకరణమును బరిశీలించుచో నిది యెట్టులున్న నచటిసందర్భము సరిపడునో తెలియఁగలదు.

(4) "N.B. సూ. ని కరకర (=కఱకఱ)=వ్రాయుట నమలుట మున్నగువానియం దగునుకరణము. అని యర్థము చెప్పి అందు క్రీడ సారంగపద్యమును 'అసూయఁగరకరమంచు అను పాఠముతోనే యుదాహరించినది. ఆ 'కరకర, కు ఆకోశ ముద్దేశించినయర్థ మేమో?" చూ జితకాశి 449 పుట"

అని వ్రాసి కోపమును దెలుపుపదము 'కొఱకొఱ, గాని 'కరకర, కఱకఱ,లు గావన్నారు. సూ. ని. ఈప్రయోగము 'అసూయచే పండ్లు గీటుట యందలిధ్వని కనుకరణమునకు లక్ష్యముగా గ్రహించినది. అట్లున్నను పీ రర్థము చేసికొనక చుక్కలు పెట్టుటయొందులకో తెలియదు. [illegible] అనుకరణము 'అంచు. పదసమభివ్యా

హారము చేతను "తనువూ సంతోషముతో" అను దానిచే 'ద్వేషించుచు, అనునర్థము గతార్థమగుటచేతను పొసఁగదు. అవ్యక్తానుకరణములగుటచే నిట్టిపదము లెట్లున్నను నుండవచ్చును.

(5) "శాస్త్రిగారిపాఠమును జదివియే కాఁబోలు సూ. ని. పండితులు 'కమ్మవంజా=వంజులకమ్మ' రత్నములు కూర్చుటచే దివిటీల వలె వెలిఁగెడికమ్మ. అనివివరము వ్రాసిరి." చూ జితకాశి 457 పుట.

వంజునకు దివ్విటీ యనునర్థము ప్రసిద్ధముగా నున్నది. కమ్మ అనఁగా కర్ణాభరణము. ఇట 'నెమ్మొగము రేరాజసన్నిధానము' గాన కర్ణభూషణము లనెడిదివ్వటీలు రాజచిహ్నముగా నుండవలసినవే. ఇట వేదమువారిపొరపా టేమి? ఈ రెండుస్థలములలోనివి రూపకములు కావా? ఇట పెద్దప్రమాదమఁట. ఆప్రమాద మేమో? ఇఁక "దివిటీల కాంతిని మెఱుఁగు లనుటయు లోకమున లేదు" అని వీరి యాపత్తి. ఇట రత్నసంబంధ ముండుటచే మెఱుఁగు లనుటలో విరోధ మేమియు లేదు. అదియుఁగాక దీపకాంతిని మెఱుఁగనుట యాంధ్రప్రయోగమునఁ గలదు.

"ధూమంబు వొదివినఁ దఱఁగలి మెఱుఁగులు
నలఁగి మాసిన దీపకళికక్రగిది. విరాటపర్వము 1 ఆ.

దీనినిబట్టి దివిటీకాంతిని మెఱుఁగనవచ్చునేమో.

"శాస్త్రిగారికి వంజుతత్వము తెలియలేదు" అని యొకమాట. వంజుతత్త్వము పూర్తిగాఁ దెలిసిన శ్రీ పిచ్చయ్యశాస్త్రిగారు 'కమ్మ, తో సంబంధములేని 'వంజు' నకు వారు వ్రాయించిన 'కమ్మలో పొదిగిన రత్నాలమొత్తము, అను నర్థముగల ప్రత్యేకప్రయోగమును జూపింపరేలొకో? వీ రుదాహరించిన యాంధ్రపదపారిజాతమును బట్టి వంజునకే 'రత్నములు చెక్కినతాటంకములు, అను నర్థమున్నచో నిఁక 'కమ్మవంజు, నకు వీరేమియర్థము చెప్పెదరో? ఇది యిట్లుండ వీరిటీకలో "కమ్రవంజులమెఱుంగు=కమ్మలయందలిదుద్దులకాంతి" అని వ్రాయిం

చిరి. ఈవ్రాఁత పూర్వవిరుద్ధముకాదా? వీరి మతమున వంజునకే దుద్దు అని యర్థమా? అట్లైన వ్యవహారమున రతనములు పొదిగిన కర్ణాభరణములకే 'దుద్దులు' అని యున్నదే. అప్పుడు కమ్మ అనుదాని కేమియర్థము చెప్పుదురో? తత్త్వమేమన 'కమ్మవంజు' అను పదముకడ సూర్యరాయాంధ్రనిఘంటువు వ్రాసినయర్థము యౌగికము. కాఁబట్టియే (— —) Hyphen, లో నున్నది. మొత్తముపై వచ్చునర్థము "రత్నములు చెక్కినకమ్మ, రత్నతాటంకము" అని వ్రాసియే యున్నది. ఈ వ్రాఁత వంజునకున్న ప్రాచీనప్రయోగములను బరిశీలించియే సూ. ని. వ్రాసినది. ప్రకృతము సారంగధరలోని 'కమ్మవంజు' అను రెండు పదములు ఏకార్థములు గావు. నిఘంటుపద్ధతిని బట్టి సూ. ని. వ్రాఁత నిర్దుష్టమైనది. నిశ్చయదృష్టిలేక తొందరతొక్కుడిగా వ్రాయించిన శ్రీ పిచ్చయ్యశాస్త్రిగారి వ్రాఁత యిట పూర్వాపరవిరోధముగలది.

(6) "శా. పా. గ్రచ్చుకొని. గచ్చుకొని, పూ. ము. పా. బ్రాహ్మ్యమునను శ. ర. లోను 'గచ్చుకొను' అను రూపమేగాని గ్రచ్చుకొను, అను రూపములేదు. సూ. ని. లో ఏరూపమును లేదు. అని వ్రాసిరి. చూ. జితకాశి. 491 పుట"

గ్రచ్చు, గచ్చు, లకుఁగలయర్థ మీసాంగలోని 3-216 వ గద్యమునకుఁ బొసఁగదు కాఁబట్టి యీరెండుపదములకు నసుప్రయుక్తమగు 'కొను' కాదిది. సూ. ని. ఈపదమును బరుసాదిగా గ్రహించినది. పాపము!! శాస్త్రిగారీపదమును జూచియుండరు. అందలియర్థ మీప్రకరణమునకుఁ జక్కఁగ సరిపడఁగలదు.

(7) "కలయంగన్, క్రియావిశేషణము. శ. ర. లో, సూ. ని. లో గూడా లేదు. చూ. జితకాశి 507 పుట"

కన్, అనునది నఞ్యంత మగునగుధాతువు. ఇది క్రియావిశేషణములకును నఞ్యంతక్రియలకును నసుప్రయుక్తమగును. కన్ విరహిత

[illegible] అని యనుట

సూ. ని. పద్ధతి. 'కలఋంగన్' అనునది సమ్యంతక్రియగాని క్రియా విశేషణము గాదు. (చూ. సూ. ని. అల్ల[2].) మఱియు నీవిషయము బాలవ్యాకరణక్రియాపరిచ్ఛేదము 115, 116, సూత్రములు, వాని వివరణమును బఠికించినఁ దెలియును.

(8) "మఱక అను సర్థము న శ. ర. లో, కఱ, శకటరేఫముతో నే యున్నది. కాని, బ్రౌను 'కర' అన్నాఁడు... సూ. ని. లో ఈ 'కర' ఏ రేఫముతోనూ లేదు." అని వ్రాయించిరి. చూ. జితకాశి. 496 పుట.

ఇది శ్రీ పిచ్చయ్యశాస్త్రిగారి సాహసము. ఇట్టి ప్రసిద్ధపదమును, ఈపదమునకు సారంగధరలోని పద్యమును సూ.ని. ఎన్నఁడును విడువదు. ఇది రెండవసంపుటమున "కఱ్ఱ (ఱ)" అను పదములోనున్నది నాలుగు పాదములతో పూర్తిగా నీసారంగపద్యమునే చూపినది. (చూ సూ. ని. 2 సం. 167 పుట.) ఈపద్ధతి వీరు 'కరకర, లో గమనించియే యుందురు. ఐనను బొరబడిరి.

(9) "చనుమానము, నిఘంటువులలో లేదు. వ్యవహారమున నున్నది". అని వ్రాసిరి. చూ. జితకాశి. 196 పుట" ఇంతేగాక పునస్సమీక్షలో చనుమాన మనుపదమున కాకయాధునిక ప్రయోగము చూపి దానికి గతి కల్పించిరి. సూ. ని. మూఁడవసంపుటములో 47 వ పొరట వేంకటనాథుని పంచతంత్రము, దశావతారచరిత్రము, నిరంజనోపాఖ్యానములనుండి ప్రయోగములఁజూపి యీపద మెత్తియున్నది. ఈసంపుటము వీరెఱుంగరు కాఁబోలు. ఇట్టిదే 'చీరచిక్కుట, యును. (చూ. సూ. ని. 3 వ సంపుటము)

(10) "కొమిరె, పాఠము అసాధువే యగుచున్నది. సూ. ని యీపాఠమునే గైకొన్నది." చూ. జితకాశి 233 పుట. కొమిరె అను పాఠముతో సూ.ని. ఈపద్యము నెక్కడ నుదాహరించినదో శ్రీ శాస్త్రిగారు తెలుపకుండుటకుఁ గారణమేమో ?

పై విషయములఁ బరామర్శించి సూ. ని. లో గ్రహింపఁబడిన పాఠములు పదపదార్థములు నవిరుద్ధములని పాఠకు లెఱుఁగుదురు గాక. మొదటినుండియుఁ బ్రామాణికులగు పెక్కురు పండితు లేకాభిప్రాయముగ నిర్ణయించిన పదపదార్థములనే పూర్వోత్తరవిరోధములు లేకుండ గ్రహించుట, సూ. ని. పరిపాటి. నాఁటికి నేఁటికి నీనిఘంటు నిర్మాణమున ఆసరణియే గ్రహింపఁబడుచున్నది. ఇట్లుండ సూ. ని. హృదయము సాకల్యముగ నెఱుఁగకయే దోషముల నారోపించుట శ్రీ పిచ్చయ్యశాస్త్రిగారి సాహసమాత్రమే యనియు, ఇట్టి యారోపణలు ప్రామాణికనిఘంటువుపై అనాలోచితముగ ఇతరులు చేయకుందురనియు నెఱింగించుటకే యింతవఱకు సమాధానమీయవలసి వచ్చినదని మనవి.

భీమునినయోక్తులు.

ఉ. శ్రేయసి ప్రీతితోడఁ బచరించిన భాషణభంగి తోఁప నిం
తో యొనరింప నర్థభరయుక్త మటంచు మదిం దలంచి, య
త్యాయతయుక్తియుక్తము సదాగతరాగ్రజుఁ డైన వాక్య మే
ధానిధియా వృకోదరుఁడు ధర్మజుతోఁ దగఁ బల్కె నీక్రియన్. ౧

ఉ. మానిని సన్నిపద్ధతి గరిమం బరికించియు నీతిమార్గముం
బూని మొఱుంగఁ జేసిన యపూర్వవిధానము నెంచి చూడఁ దా
నౌనని చెప్ప శక్యమె బృహస్పతికైనను నిట్టిభంగి నా
మానసమందు విస్మయము మందగతిం బ్రభవించె నీయెడన్. ౨

గీ. తీర్థకారుఁడు మార్గంబు తెలిపి సేయ
మనుగులోనఁ బ్రవేశింపఁ గడఁగు టొప్పు;
కార్యపథము నిరూపింపఁ గలుగు నతఁడు
తోలుత లభియించుటయె కష్టదుస్తరంబు. 3

చ. అనయము సద్గుణంబులనె యాదర మొప్పఁగ సేకరించు నీ
మనమున కీమెతల్కు లనుమానము లేక రుచించుఁ గాక; స
జ్జనులు గుణజ్ఞు లెన్నఁగను విచారము సేయ రొకించుకేని కా
మిని మగవాఁ డటంచు, మది మెచ్చుడిభంగిని బల్కు చోటులన్. ౪

ఉ. నాలుగువిద్యలందు గణనం గొనఁజాలు వివేక మూని యీ
లీలను నీదు డెందము చలించి, విపర్యయమంది, వంకమం
దోలి నణంగి క్రుంగెను మదోద్ధురసింధురభంగి దోఁపఁగాఁ
గూలుచున్న దో నృపతికుంజర! యిట్టుగ నెంత గర్వమో? ౫

ఉ. వైరిజనంబు చేఁగల విపత్తుల నీ విటు పొందియుండఁ బా
కారిముఖామరప్రవరు లగ్గలి సంస్తుతి సల్పునట్టి నీ
పౌరుషమంతయుం బాలిసె; భాగ్యమె యిట్టి విపత్తు నందఁగా
నారయ నింతకంటెను మహాతరదుఃఖ మొకండు గలునే? ౬

చ. కరుల శిభుగ్నసంకట లలాటగ కెంపు గొనంగ జూచి లోఁ
బెరయు ఘనీహచేఁ బరిహరించి, యపేక్షవహించునట్టి భూ
వరుని సమాశ్రయంబు సహనాదభయంబున నజ్జగించి వే
సిరలు దొలంగిపోవ దరిశీలన సేయ గొలంతయేనియున్. ౭

చ. నయనము పేతుదయల్ల సహజంబులు లోకశుభావహంబు లు
త్రియజనసమ్మతంబు నగు తేజముచేఁ దావి సమృద్ధినొందఁగో
రియ జలనంబు వల్పభూభుజు నిందము నిం బ్రజ లెల్లవేళ మో
దయుతముగా ద్వితీయవిధుదర్శనముంబలెఁ గూర్తు రంజలిన్. ౮

ఉ. మానధనాగ్రగణ్యుఁ డభిమానయుతుండు ప్రియోన్నతంబునా
స్థానము నొందఁ గోరునయశాలికి పూర్ణమనస్వి కయ్యెడం
బూనిన యాత్మపౌరుషము పొల్పగుసాధన మెంచిచూడ న
ద్దాన ననర్ఘజాతము నదల్పఁగఁజాలెడుశక్తి యేర్పడున్. ౯

ఉ. అరద లాక్రమించు నయనంబులు పౌరుషహీనవృత్తి; న
శ్యారదుపేతుశ్చర్యములు నాయతిలేక వినాశమందు; ని
ర్వ్యాపితభావివృద్ధియుతుఁ డంచుచు లాఘవ మొందు; దాన దు
ష్ప్రాపము గాదె గౌరవసహాశ్రయం బగురాజ్యలక్ష్మియున్. ౧౦

గీ. కాన నిదనాడు మున్నతి కానకైన
వట్టి యుద్యోగరాహిత్యవర్తనంబు
సంతతమును బరాక్రమాశ్రయము లైన
సంపదలు దుఃఖములతోడఁ జనవు గొనవు ౧౧

మ. మదసంసేకసమేధితానన లసన్మత్తేభకుంభంబు లు
న్మదలీల న్విదళించి, తాఁ గొనినమేదఃపూర్ణమాంసంబుచే
మదమొప్పం జరియించుఁ గేసరి; జగంబుల్ స్వీయతేజంబునం
గదలం జేయఁగఁ జాలుధీరుఁ డెపుడుం గాంక్షింపఁడన్యార్థముల్. ౧౨

ఉ. వైరినికారదగ్ధుఁ డనవద్యపరాక్రమసంయుతుండు దు

పారదకీర్తిఁ గోర నచిరాంశువిలాసనకాశమైన ల
క్ష్మిరవణీసమాగమ మకించనకాఁయ గాదె యెంచఁగన్. ౧౩

గీ. జనుఁడు తృప్తిశియింపఁ దుజ్జ్వలజ్వలన మెపుడు
భస్మరాశి సుఖంబుగఁ బట్టఁగలఁడు
కాన నభిభూతిభయమున మానధనుఁడు
చయ్య నసువుల విడుచుఁ; దేజంబు విడఁడు. ౧౪

ఉ. ఏమిఫలంబు గోరి హరి హెచ్చిన రోషముతోడ గర్జదు
ద్దామఘనౌఘమున్ బెనకి దారతరంబుగ ఘీంకరించు; తే
జోమయమూర్తియై నగము శూరున కెవ్వఁడ వైరియున్నతి
క్షేమము లోర్వఁడంచు నది సిద్ధము గాదె స్వభావసంపదన్. ౧౫

చ. అవధినిరీక్షణంబు తగు నంచు మనంబున నెంతు వేని భూ
ధవ ! సతతంబు జిహ్వగతితత్పరుఁడైన సుయోధనుండు నా
హవ మొనగింపకుండఁగనె యబ్బినసంపద లాస్వదించుచు
న్నవినయవృత్తియై విడఁగఁజాలున యట్టి వివేక మానునే. ౧౬

ఉ. తే కొకవేళ సజ్జనసలేశము దాల్చి సుయోధనుండు గు
ర్వ్యాకమునైన రాజ్యపదమున్ దగ నీకిడనేని భూవరా !
నీ తనుజన్ములై జగతి నిచ్చలుఁ గీర్తి గడించియున్న యీ
మా కిఁక నేమి చేకుఱు సమందభుజప్రక్రమవిక్రమంబునన్. ౧౭

ఉ. దిక్కుల వన్నెకెక్క చనుదెంచెడి దిగ్గజభంగి దోఁపఁ, బెం
పెక్కిన నాల్గుసంద్రములు నల్లలుఁ దాఁటియు వచ్చుచున్నవో
యిక్కరణిం బెనంగ నను నేఁపు దలిర్పు రణంబు సల్పఁగా
నెక్కుడుమానమత్తమున నిల్వఁగ శక్యమె వైరికోటికిన్. ౧౮

గీ. కాన నృపవర్యమోహంబు గానసీక
విక్రమమునఁ బూనఁగా మది వెరవుగొనుము
నీ నిరుత్సాహమున వైరినికరమునకు
[illegible] ౧౯

శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు.

చతుర్థ సంపుటము.

శ్రీ పిఠాపురము మహారాజావారి ధనసహాయముచే రచియింపఁబడుచున్న పెద్దనిఘంటువులోని రాయల్ సైజు 1000 పుటలుగల ప్రథమ సంపుటమును, 955 పుటలుగల రెండవసంపుటమును, 980 పుటలుగల మూఁడవసంపుటమును, 975 పుటలుగల చతుర్థసంపుటమును, ముద్రితములై విక్రయమునకు సిద్ధముగా నున్నవి. ఇందు ప్రథమ సంపుటమున అకారము మొదలు, ఔకారము వఱకుఁగల యచ్చులాదియందుఁగల సంస్కృతాంధ్రశబ్దములన్నియుఁగలవు. రెండవసంపుటమున 'క' మొదలు 'జ' వఱకుఁగల శబ్దములును, తృతీయసంపుటమున 'చ' మొదలు 'తృ' వఱకుఁగల శబ్దములును, చతుర్థసంపుటమున 'తె' మొదలు 'న్ర' వఱకుఁ గల శబ్దములును గలవు. ఇదివఱకున్న నిఘంటువు లన్నిటికంటె నిది సర్వవిధముల నుత్తమమయినది. ఈపుస్తకమును రచియించుటకు ముద్రించుటకు విశేషద్రవ్యము ఖర్చైనను ధనవంతులకేగాక జనసామాన్యమునకుఁ గూడ లభ్యముగా నుండవలయు ననుతలంపుతో నీక్రింది వెలలు నిర్ణయింపఁబడినవి. ప్రథమసంపుటము సాదాప్రతి వెల రు 5 లు, మేలుప్రతి (Art Paper) రు 7 లు, ద్వితీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు, తృతీయసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలు ప్రతి రు 5 లు, చతుర్థసంపుటము సాదాప్రతి రు 4 లు, మేలుప్రతి రు 5 లు. ఈ సంపుటములు కాకినాడ ఆంధ్ర సాహిత్య పరిషత్కార్యాలయమున దొరకును.

ఆంధ్రసాహిత్యపరిషత్తు - ప్రతిష్ఠాపకులు.

శ్రీ శ్రీ మహారాజా రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు పిఠాపురంమహారాజావారు, పరిషత్[illegible]ాధ్యక్షులు.

శ్రీ శ్రీ వేంకటగిరి మహారాజావారు.

శ్రీ శ్రీ బొబ్బిలి మహారాజావారు.

ఉద్ధారకులు.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరువారు-ఉయ్యూరు జమీందారువారు.

అధ్యక్షులు.

సాహిత్యవిశారద, కాశీభట్ట సుబ్బయ్యశాస్త్రిగారు.

కార్యదర్శులు.

కిడాంబి రాఘవాచార్యులుగారు, ఎం. ఏ., బి. ఎల్.

వింజమూరి వెంకటకృష్ణమంతులుగారు, ఎం. ఏ., (సహాయకార్యదర్శి.)

కార్యనిర్వాహకసభాసభ్యులు.

శ్రీ దివాన్ బహద్దర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తినాయుఁడుగారు, (కోశాధ్యక్షులు)

,, పిల్లారిశెట్టి రంగబ్రహ్మరావునాయుఁడుగారు.

,, కోరా శివనాథశాస్త్రిగారు.

,, కొమ్మిరెడ్డి కేశవరామమూర్తినాయుఁడుగారు, బి. ఏ.

,, చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు.

,, నిడుదవోలు వేంకటరావుగారు, ఎం. ఏ.

,, ఏలేశ్వరపు వెంకటరమణసుబ్బారావుగారు, బి. ఏ., బి. ఎల్.

,, ప్రతివాదిభయంకరం పార్థసారధిగారు, బి. ఏ., ఎల్. ఎల్. బి.

,, కందూరి ఈశ్వరదత్తుగారు, బి. ఏ.

,, కేశవరపు రామరాజుగారు.

,, వేదుల శ్రీరామచంద్ర[illegible]గారు, ఎమ్. ఏ. ([illegible])

Printed by N. Achalaramiah at the Cocanada Printing Works, Cocanada, and Published by K. Raghavacharyulu, Secretary, Telugu Academy, Cocanada.